# అనుభవం...

సెప్టెంబర్ 2016

LVPEI
So that all may see
L V Prasad Eye Institute

## మాధురికి సమయానుకూల చికిత్స



తొమ్మిదేళ్ళ అంకం మాధురి ఒక రోజు రాత్రి పడుకొని టీవీ చూస్తున్నప్పుడు, తన బంధువుల రెండేళ్ళ పాప పెన్నుతో ప్రమాదవశాత్తూ మాధురి కుడి కంటిని గాయపర్చింది. మరుసటిరోజే ఆమెను ఆంధ్రప్రదేశ్ తూర్పుగోదావరి జిల్లా కపిలేశ్వరపురం దృష్టి కేంద్రానికి తీసుకువచ్చారు. అక్కడి విజన్ టెక్నీషియన్ ఉదయ్‌కిరణ్ ఆమె కంటి నల్లగుడ్డు జారిందని గమనించారు. ఈ సమస్యను తక్షణమే వైద్య మరియు శస్త్రచికిత్స అవసరమని, ఆమెను ఎల్విపిఇఐ అత్యుత్తమ సంరక్షణా కేంద్రానికి తీసుకువెళ్ళమని సూచించారు. మాధురి సంవత్సరం క్రితం తల్లిని కోల్పోయింది. తండ్రి మంచంపట్టి ఉన్నారు. ఆమె గ్రామం కపిలేశ్వరపురం నుంచి 10 కిలోమీటర్ల దూరంలో ఉన్నది. ఆమెను చికిత్స కొరకు హైదరాబాద్ తీసుకురావడం చాలా కష్టం. కానీ ప్రాజెక్టు కోఆర్డినేటర్ మాధవకృష్ణ వారి సందర్శనను సమన్వయించాడు. హైదరాబాద్‌లో డా ప్రవీణ్‌కృష్ణ ఆధ్వర్యంలో కార్నియా టీం ఆమె గాయానికి చికిత్సకొరకు కార్నియాకు శస్త్రచికిత్స చేసి దాని పూర్వ ఆకారానికి పునరుద్ధరించారు. మాధురి ప్రస్తుతం ఆనందంగా స్కూల్‌కు వెళ్ళుతున్నది. "శస్త్రచికిత్స ఫలితాలు, మావంటి మారుమూల గ్రామం నుంచి వచ్చిన వారికి ఉచితంగా సమయోచితమైన చికిత్స చేయడం చూసి మేము ఆశ్చర్యం చెందాము" అన్నారు ఆమె బంధువు గోపతి సుందరరావు.

## అర్హాంను ఇప్పుడు అతని స్నేహితులు ఎగతాళి చెయ్యరు

ఏడేళ్ళ అర్హాం జైన్ తన తోటి పిల్లలలాగానే చాలా చురుకుగా, పరిణతి చెందాడు. అతనికి 9 నెలలున్నప్పుడు అతని కనుగుడ్లు మెల్లతిరిగి ఉండి, చూపును సరిచేసుకోవడానికి బాబు తల పక్కకి తిప్పడం తల్లిదండ్రులు గమనించారు. రాజస్థాన్లోని వారి స్వస్థలం కేక్రిలో స్థానిక డాక్టర్లు సమస్యను సరిచేయలేకపోయారు. వారు అర్హాంను హైదరాబాద్‌లోని ఎల్విపిఇఐకు తీసుకువెళ్ళమని సూచించారు. ఇక్కడ అతని రెండు కళ్ళల్లో మెల్ల ఉన్నదని నిర్ధారించి, వచ్చిన రెండవ రోజు, జూలై 1వ తేదీన శస్త్రచికిత్స చేసారు. "డా రమేష్ కేకున్నయ శస్త్రచికిత్స గురించి మాకు వివరించి, 60% మెల్ల సరవుతుందని హామీ ఇచ్చారు. కానీ ఆయన నైపుణ్యంతో శస్త్రచికిత్స 95% విజయవంతమవడంతో మేము ఎంతో సంతోషించాము. ఇప్పుడు అర్హాం తల పక్కకి తిప్పడం మానేసాడు కూడా. డా కేకున్నయకు మా కృతజ్ఞతలు. మా బాబును ఇప్పుడు తన స్నేహితులు ఎగతాళి చెయ్యరు!" అన్నారు అర్హాం తండ్రి ప్రమోద్ జైన్.





"విజయనగరం జిల్లా కొత్తవలస మండలం సంతపాలెం గ్రామంలో నేనొక వ్యవసాయ కూలీని. నా కుమారుడు మల్లువలస పవన్‌కుమార్‌కు రెండేళ్ళ వయస్సు నుంచి కళ్ళల్లో నల్లటి మచ్చలుండేవి. అతని కనురెప్పలు చిన్నవిగా ఉండి, తేలికగా కళ్ళు తెరవలేకపోయేవాడు. మేము వెళ్ళిన ప్రభుత్వ ఆసుపత్రివారు విశాఖపట్నంలో ఎల్విపిఇఐకు వెళ్ళమని సూచించారు. మొదటిసారి మేము పరీక్షకు డబ్బు చెల్లించాము. వారు బాబుకు అనేక శస్త్రచికిత్సలను చేయించాలని చెప్పారు. శస్త్రచికిత్సల ఖర్చును భరించలేక, నేను డాక్టరుగారికి నా ఆర్థికస్థితిని వివరించాను. మా విజ్ఞప్తిని పరిశీలించి, నా కుమారుడికి పూర్తి చికిత్సను ఉచితంగా చేసారు. క్రమేణా బాబు చూపు మెరుగై, ఇప్పుడు బాగా చదువగలుగుతున్నాడు మరియు స్వతంత్రంగా తన అన్ని పనులనూ చేసుకోగలుగుతున్నాడు. మొదట మేము బాబు ఎప్పటికీ చూడలేడని అనుకున్నాము. కానీ ఇది సంభవం చేసిన ఎల్విపిఇఐకు మరియు డాక్టర్లకు మా ధన్యవాదాలు".

**సన్యాసి రావు**

(పవన్ రెండు కళ్ళల్లో మెల్ల కోసం మరియు అతని కుడి కంటిలో శుక్లం శస్త్రచికిత్సలతో పాటు కార్నియా మార్పిడి కూడా చేసారు)